మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

# నాణ్యమైన విత్తనాలతోనే అధిగ దిగుబడి

## జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల ప్రతినిధి, మే 25 ప్రభాతవార్త : రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసి తమ పొలంలో నాటినప్పుడే మంచి దిగుబడులు వస్తాయని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు శనివారం గద్వాల మండలం చెనుగోనుపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనాల కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల దగ్గరే విత్తనాలను కొనుగోలు చేయరాదని, సంబంధిత కంపెనీ లేబుల్ ఉన్న ప్యాకేట్లను కొనాలని తెలిపారు కొనుగోలు చేసిన విత్తనాల ఖాళీ ప్యాకేట్లను కోనాలని తెలిపారు. కొనుగోలు చేసిన విత్తనాల ఖాళీ ప్యాకేట్లను , బిల్లులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకుంటే ఒకవేళ నకిలీ విత్తనాల కారణంగా దిగుబడి రానప్పుడు సంబంధిత డీలర్లపై చర్యలు –మిగతా4లో..

# ఈదురు గాలుల బీభత్సం

- నేలకొరిగిన జిన్నింగ్ కాటన్ మిల్లు
- విద్యుత్ స్తంభాలు నేలమట్టం
- రూ.7కోట్లకు పైగా నష్టం జరిగినట్లు అంచనా
- బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, ఉప్పునుంతల, మే 25 ప్రభాతవార్త:** అచ్చంపేట మండలంలో శుక్రవారం సాయంత్రం భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో చెన్నారం గ్రామ సమీపంలోని లలితాఉమామహేశ్వర జిన్నింగ్ కాటన్ మిల్లు నేలమట్టమైంది. ఉప్పునుంతుల, అచ్చంపేట మండలాలకు సంబంధించి దాదాపు 87 విద్యుత్ స్తంభాలు విరిగిపోయినట్లు ఏఈ ఆంజనేయులు శనివారం తెలిపారు. శుక్రవారం సాయంత్రం 7గంటల సమయంలో ఈదురు గాలులు సంభవించడంతో విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈదురు గాలులకు రూ.5లక్షల 10వేల ఆస్తి నష్టం వచ్చినట్లు అధికారులు అంచనా వేశారు. చెన్నారం గ్రామంలో ఎక్కడ చూసిన భారీ వృక్షాలు సైతం నేలమట్టం కావడంతో రాకపోకలకు కూడా ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో గ్రామ పంచాయతీ సిబ్బంది, అధికారులు పనులు వేగవంతం చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. శ్రీ లలిత ఉమామహేశ్వర జిమ్మింగ్‌కాటన్ మిల్లు పూర్తిగా నేలమట్టం కావడంతో సుమారు రూ.7కోట్ల ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితులు లక్ష్మణ్‌రాజు, శ్రీనివాసురెడ్డి తెలిపారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఘటనా స్థలానికి చేరుకొని మిల్లు బాధితులను పరామర్శించి ప్రభుత్వ పరంగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. రోడ్లకు అడ్డంగా –మిగతా4లో..



ధ్వంసం అయిన జిన్నింగ్ మిల్లును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

## సీఎంఆర్ నిర్ణీత గడువులోగా ఇవ్వకుంటే

# డబ్బులు చెల్లించాల్సిందే..

- లేని పక్షంలో ఆస్తులు జప్తు చేస్తాం
- వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, మే 25 ప్రభాతవార్త:** యాసంగి 2020-21, వానకాలం 2021-22 కు సంబంధించిన సి.యం.ఆర్ (కస్టం మిల్లింగ్ రైస్) ధాన్యం ఎఫ్.సి.ఐ కి నిర్ణీత గడువులోగా ఇవ్వని మిల్లర్లు వెంటనే ప్రభుత్వానికి డబ్బులు కట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మిల్లర్లను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ఐ.డి.ఒ.సి సమావేశ మందిరంలో ధాన్యం సేకరణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి 2020-21, వానకాలం 2021-22 కు సంబంధించిన సి.యం.ఆర్ ధాన్యం ఎఫ్.సి.ఐ కు సకాలంలో ఇవ్వనందున తీసుకున్న ధాన్యం కు సంబంధించి ప్రభుత్వానికి డబ్బులు జమ చేయాలని లేని పక్షంలో రెవెన్యూ రికవరి యాక్టు ద్వారా ఆస్తులు జప్తు చేయడం జరుగుతుందని కరాఖండిగా తేల్చి చెప్పారు. 2022-23,2023-24 కు సంబంధించి మిల్లర్ల నుండి ఇవ్వాల్సిన ధాన్యం యుద్ధ ప్రాతిపదికన ఎఫ్.సి.ఐ కి అందించాలని సూచించారు. ప్రభుత్వం నుండి వరి ఇచ్చినందన మిల్లు ఆడించి బియ్యం ఇవ్వాల్సిన బాధ్యత మిల్లర్లపై ఉందని తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ , సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ , డి.యం సివిల్ సప్లై ప్రవీణ్ , మిల్లర్లు, సివిల్ సప్లై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, హాజరైన సివిల్ సప్లై అధికారులు

# ఉరుములు మెరుపులు.. జరభద్రం

- పెరుగుతున్న సెల్‌ఫోన్ ప్రమాదాలు
- మక్తల్‌లో సెల్‌ఫోన్ పేలి వ్యక్తి మృత్యువాత
- పిడుగులు పడుతున్న సమయంలో విద్యుత్ పరికరాలతో జాగ్రత్తలు అవసరం
- వర్షం కురుస్తున్న సమయంలో చెట్ల కింద ఉండరాదా..?
- మొబైల్,టీవీలు,ల్యాప్‌టాప్‌లు వాడొద్దా ?
- వర్షాకాలంలో ఏటా పదుల సంఖ్యలో పిడుగుపాటు మరణాలు
- జాగ్రత్తలు అవసరమంటున్న నిపుణులు



**వర్షాకాలం వచ్చిందంటే ఏటా పదుల సంఖ్యలో పిడుగుపాటు మరణాలు సంభవిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా రైతులు, మూగజీవాలు పిడుగుపాటుకు ఎక్కువగా బలిఅవుతున్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసినప్పుడు కొన్ని జాగ్రత్తల వల్ల ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. శుక్రవారం కురిసిన ఉరుముల, మెరుపుల వానకు నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని ఓ వ్యక్తి జేబులో ఉన్న సెల్‌ఫోన్ పేలి మృతిచెందిన ఘటన ప్రజలను ఒక్కసారిగా ఉలిక్కిపాటుకు గురిచేసింది. పిడుగుపాటు సమయంలో సెల్‌ఫోన్‌లోని తరంగాలు ఆకర్షించడం వల్లే సెలఫోన్ పేలి ప్రమాదం జరిగి ఉంటుందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. వర్షం కురిసినప్పడు మెరుపులు, ఉరుములు వచ్చే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన సూచనలపై 'వార్త' ప్రత్యేక కథనం.**

**- మహబూబ్‌నగర్ బ్యూరో, మే 25,ప్రభాతవార్త**

పిడుగుపడినప్పుడు ఉత్పన్నమయ్యే ఉష్ణోగ్రతలు మాములు సమయంలో ఉష్ణోగ్రతల కంటే సుమారు ఐదు రెట్లు ఎక్కువ శక్తివం తంగా ఉంటాయని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. నిరంతరం అగ్నిగోళంగా మండే సూరుడి ఉపరితలంపై 5700డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రత ఉంటుంది. అయితే పిడుగు పడినప్పుడు వెలువడే ఉష్ణోగ్రతల ఐదురెట్లు అధికంగా అంటే సుమారు 29,000 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉంటుంది. స్థూలంగా మేఘాల్లో ధన రుణవేశాల కారణంగా ఏర్పడే శక్తిని మెరుపు (విద్యుత్) అంటారు. ఇలా అధిక తీవ్రతతో ఏర్పడే మెరుపులు భూమిని చేరడాన్ని పిడుగుపాటు అంటారు. వర్షాకాలంలో వాతావరణ మార్పుల కారణంగా మేఘాల్లో ఏర్పడే అల్పపీడనం ఇతర పరిస్థితుల కారణంగా మెరుపులు ఏర్పడతాయి. ఇవి పెద్ద శబ్దంతో భూమి వైపు దూసుకువస్తాయి. వాస్తవానికి మెరుపు అనేది ఒక రకమైన విద్యుత్తు వంటిది. కానీ కొన్ని కోట్ల ఓల్టుల విద్యుత్ శక్తి పిడుడులా భూమిపై కేంద్రీకృతం కావడం వల్ల ప్రాణ ఆస్తి నష్టాలు వాటిల్లుతాయి.

**మెరుపులు, ఉరుములు ఎలా ఏర్పడతాయి..**

ప్రపంచ వ్యాప్తంగా సుమారుకు ఒక సెకనుకు 100కు పైగా పిడుగులు పడుతున్నట్లు వాతావరణ శాఖ అంచనా. వాతావరణంలో వేడి కారణంగా నీరు ఆవిరి అవుతుంది. ఇలా ఆవిరి అయినప్పుడు మేఘాలు ఏర్పడతాయి. ఆ సమయంలో ఏర్పడే వేడి చల్లని గాలులకు మేఘాలు ప్రభావితమవుతాయి. వేడికి ప్రభావితమయ్యే మేఘాలు తక్కువ బరువు ఉంటాయి. ఇవి నీటి ఆవిరితో నిండి ఉన్న మేఘాల కంటే ఎత్తుకు వెళ్తాయి. వీటితో ప్లస్ లేదా పాజిటివ్ చార్జి ఉంటుంది. ఎక్కువ బరువు ఉండే మేఘాలు మాత్రం తక్కువ ఎత్తులో, మైనస్ లేదా నెగెటివ్ చార్జ్‌తో ఉంటాయి. వీటితో ఎలక్ట్రాన్లు ఎక్కువగా ఉంటాయి. రెండువ్యతిరేఖ ధ్రువాలు ఎప్పుడు ఆకర్శించుకుంటాయని తెలిసిందే కదా. ఆకాశం మేఘావృతమైనప్పుడు దిగువన ఉన్న నెగెటివ్ చార్జ్ మేఘాల్లో ఉండే మేఘాలు లేదా భూమి వైపు ఆకర్షితమై అధిక శక్తితో ప్రసరిస్తాయి. అప్పుడు ఏర్పడే విద్యుత్ శక్తిని మెరుపు లేదా ఆ శబ్దాన్ని ఉరుము అంటారు.


## సెల్‌ఫోన్ పేలీ వ్యక్తి మృతి

ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడుతున్న సమసయంలో ఓ వ్యక్తి సెల్‌ఫోన్ మాట్లాడుతుండగా మొబైల్ పేలి వ్యక్తి ఒక్కసారిగా నిండుప్రాణాలు పోయాయి. నారాయణపేట జిల్లా మక్తల్ మండలం మంతన్‌గోడ్‌లో శుక్రవారం రాత్రి ఉరుములు,మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఇదే సమయంలో పొలం వద్ద ఆరుబయట ఉన్న కుర్మయ్య(40) జేబులో ఉన్న సెల్‌ఫోన్‌కు విద్యుత్ తరంగాలు చేరడంతో సెల్‌ఫోన్ పేలి చాతి భాగంగా కాలిపోయి కుర్మయ్య అక్కడికక్కడే మృత్యువాత పడ్డట్లు గ్రామస్తులు తెలిపారు. రాత్రి ఆలస్యమైనా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు రాత్రి పొలం వద్దకు వెళ్లి వెతకగా విగతజీవిగా పడి ఉన్న కుర్మయ్యను చేసిన లబోదిబో మంటూ కన్నీరుమున్నీరయ్యారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్ల ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈమేరకు మక్తల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. భారీ వర్షం కురిసినపన్పుడు, ఉరుములు, మెరుపులు వస్తున్న సమయంలో సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను ఉపయోగించకపోవడం మంచిదని, వీలైతే పవర్ ఆఫ్ చేసి ఉంచాలని పోలీసులు సూచించారు.

## తీసుకోవాల్సిన జాగ్రత్తలు

పిడుగుపాటుకు గురికాకుండా ఉండాలంటే తప్పనిసరి జాగ్రత్తలు పాటించాలి. దట్టమైన మేఘాలు ఏర్పడి వర్షం కురిసే అవకాశం ఉన్నప్పుడు , ఉరుములు శబ్దాలు వినిపించినప్పుడు పిడుగులు పడే అవకాశం ఉంటుంది.

- ఉరుములతో కూడిన వర్షాలు కురిసినప్పుడు బయటకు వెళ్లకుండా ఉండాలి. బహిరంగ ప్రదేశాల్లో చేయాల్సిన పనులు వాయిదా వేసుకోవడం మంచింది.
- ఒకవేళ్ల బహిరంగ ప్రదేశాల్లో ఉన్నా సాధ్యమైనంత త్వరగా ఇండ్లకు లేదా సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలి.
- పిడుగులు పడే సమయంలో వర్షానికి తడిసిన పర్వాలేదు, కానీ గొడుగును ఉపయోగించరాదు.
- కొండలు పర్వత ప్రాంతాలు శిఖరాలు



వంటి ఎత్తయిన ప్రాంతాల నుంచి వీలైనంత త్వరగా కిందకు వెళ్లాలి.

- సాధారణంగా ఎత్తుగా ఉంటే వాటిపై పిడుగులు ఎక్కువగా పడతాయి. అందువల్ల వర్షం కురిసిన్పుడు ఎత్తయిన చెట్టు, విద్యుత్ స్తంభాలు, టవర్ల వద్దకు వెళ్లరాదు. ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలి. ముఖ్యంగా పొలాల వద్ద పని చేసే రైతులు వీలైనంత త్వరగా ఇంటికి చేరుకోవాలి.
- భారీ వర్షం కురిసే సమయంలో నేలమీద నిటారుగా నిల్చోకూడదు. తలను కిందకు వంచి చేతులను గుండ్రంగా శరీరంపై కప్పి ఉంచాలి.ఆ సమయంలో కేవలం కాలివేళ్లను మాత్రమే నేలను తాకి ఉంచేలా చూసుకోవాలి. భూమిపైకి కాస్త ఎత్తులో శరీరం ఉండేలా చూసకోవాలి.
- ఉరుములతో కూడిన వర్షం కురిసేటప్పుడు జనాలు గుంపుగా ఉండరాదు. ఒకరికి ఇకరు దూరంగా ఉండాలి. అప్పుడు ఒకవేళ మెరుపు తాకినా తీవ్రత తక్కువగా ఉంటుంది.
- వర్షం కురిసినప్పుడు మోటార్ బైక్స్‌పై వెళ్లరాదు.
- ఉద్యానవనాలు, చెరువులు, సరస్సులు,ఆటస్థలాలు బీచ్‌లు వంటి ప్రదేశాలకు దూరంగా ఉండాలి.
- ఇండ్లలో ఉన్నప్పుడు పిడుగు పడితే ఉరుములు మెరుపులతో వర్షం కురిసినప్పుడు స్నానం చేయడం, పాత్రలు శుభ్రం చేయడం వంటివి చేయరాదు. ట్యాప్ కింద చేతులు కడగడం చేయరాదు. ఎందుకుంటే పిడుగు పడితే ప్లంబింగ్ వ్యవస్థ ద్వారా విద్యుత్ ప్రవహించే అవకాశం ఉంటుంది.
- ఇంట్లోని విద్యుత్ పరికాలు వాషింగ్ మెషిన్,స్మార్ట్ ఫోన్లు,కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు,డ్రైయర్స్ ఉపయోగించారు. వాటికి విద్యుత్ కనెక్షన్ బోర్డుల నుంచి కనెక్షన్ తీసేయాలి.
- ఉరుముల సమయంలో ఇంటి కిటికీల దగ్గరల్లో నిల్చోవడం కూడా మంచిది కాదు.
- ల్యాండ్‌లైన్ ఫోన్ మాట్లాడవద్దు.

# వనపర్తిలో వర్గపోరు

## షాడో ఎమ్మెల్యేతో కొత్త కుంపట్లు..!

- అన్నీ తానై పనులన్నీ నడిపిస్తున్న ఓ నేత
- ఒక నాయకుడు ఒంటెద్దు పోకడల వల్ల చిన్నారెడ్డి వర్గం ఎమ్మెల్యేకు మరింత దూరం..?
- కొందరి చేష్టల వల్ల ఎమ్మెల్యేకు అవంతరాలు తప్పవంటూ పార్టీలో గుసగుసలు
- పరిస్థితులను చక్కబెట్టడతారా..
- విభిన్న వేషాలతో చలామణి అవుతారా?



**వనపర్తి ప్రతినిధి, మే 25 ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గంలో ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకుడి తర్వాత అంతటి వ్యక్తిగా చెప్పుకుంటున్నాడో నాయకుడు. ఆయన చేస్తున్న పనులతో పార్టీలో ఉన్న నాయకత్వా నికి, ఆయన వ్యవహార శైలి కొత్త సమస్యలు కొని తెచ్చుకుంటున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే నియోజకవర్గంలో ఆధిపత్య పోరులో కాంగ్రెస్ పార్టీ మూడు వర్గాలుగా చీలిపోయింది. మేఘారెడ్డి వర్సెస్ చిన్నారెడ్డి, మధ్యలో శివసేనారెడ్డి అన్న ట్లుగా నియోజకవర్గంలో ఆధిపత్యపోరు నడుస్తోంది. ఆధిపత్యపోరులో పార్టీ నాయకులు, ప్రజలు అయోమయంలో పడ్డారు. నియోజకవర్గంలోని ఒకే పార్టీలో ముగ్గురు పదవుల్లో కొనసాగుతున్న అందరూ కలిసి అభివృద్ధితో ముందుకు సాగిద్దామని పరోక్షంగా అనుకుంటున్నా ఏమైందో ఏమో కానీ ఆది నాయకుల మధ్య సయోధ్య కుదరడం లేదు. అందరూ ఆ పార్టీ వారే నియోజకవర్గంలో వారి వారి భిన్నభిప్రాయాలు ఉండవచ్చేమో... కానీ అధిష్టానం పిలిస్తే ఒకే వేదికపై ఈ ముగ్గురు హాసినిలు కావాల్సిందే. అయినా మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో విడివిడిగా ప్రచారాలు చేయడం అందరం చూశాం కాంగ్రెస్ పార్టీలో ఉన్న కుంపటితో ప్రజలు విసిగిపోతున్నారు.

**అవరోధాలు తట్టుకుని అధికారంలోకి...?**

కాంగ్రెస్ పార్టీ అంటేనే ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన పార్టీ అని ప్రజలలో నాలుడి, అలాంటి పార్టీ ఘనతకు దీటుగా విమర్శలు కూడా లేకపోలేదు. ప్రజా క్షేత్రంలో జరిగే ప్రత్యక్ష రాజకీయాలలో అనేకసార్లు కాంగ్రెస్ వర్సెస్ కాంగ్రెస్ అన్నట్లు వ్యవహరించిన సందర్భాలు కోకొల్లలు ఉన్నాయి. ఇలాంటి అనేక అవరోధాలను తట్టుకుంటూ గత 10 సంవత్సరాలు నుంచి పడుతూ లేస్తూ పడుతూ వస్తున్న పార్టీ అనూహ్య పరిణామాలతో ఇటీవల రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. ఇదే తరుణంలో నియోజకవర్గంలో కూడా ఊహించని మెజార్టీతో ఎమ్మెల్యే మేఘారెడ్డి గెలుపొంది అందరి ఆలోచనలలో ఔరా అనిపించారు. బిఆర్ఎస్ పార్టీలో కెసిఆర్ తర్వాత టాప్ 5లో ఉన్న నాయకుల్లో నిరంజన్‌రెడ్డి కూడా ఒకరు అనేది జగమెరిగిన సత్యం. అలాంటి నాయకుడిని 25 వేల ఓట్లకు పైగా తేడాతో ఓడించిన ఘనత కూడా మేఘారెడ్డికి దక్కింది. ఈ వ్యవహారం మొత్తం నాణ్యానికి ఒకవైపు అయితే మరోవైపు కొందరు నాయకులు వ్యవహార శైలి తలనొప్పిగా మారుతుంది.

**ఎమ్మెల్యేనూ తప్పుదోవ పట్టిస్తున్న వైనం..**

ఎన్నో ఆటుపోట్లను తట్టుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలో –మిగతా4లో..

# నాగర్‌కర్నూల్ దవాఖానలో దారుణం

- నిద్రిస్తున్న బాలికపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి
- దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన కుటుంబ సభ్యులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 25 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా జనరల్ ఆసుపత్రిలో దారుణం చోటు చేసుకుంది. తన తల్లి ప్రసవం కోసం వస్తే వెంట వచ్చిన బాలిక నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి అగంతకుడు అత్యాచారయత్నానికి ఒడిగట్టాడు. ఈ సంఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకోగా శనివారం ఉదయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. తెల్కపల్లి మండలంలోని ఓ గ్రామానికి చెందిన గర్భిణీ ప్రసవం కోసం గురువారం జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. తన వెంట వచ్చిన భర్త తన కూతురు అదే ఆసుపత్రిలో నిద్రించారు. నాగర్‌కర్నూల్ మండలం గగ్గలపల్లి గ్రామానికి చెందిన మయతి బాబు నిద్రిస్తున్న బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. బాలిక వెంటనే తేరుకొని కేకలు వేయడంతో ప్రక్కనే ఉన్న తండ్రి, స్థానికులు నిద్ర లేచి నిందితుడిని పట్టుకొని దేహశుద్ధి చేశారు. వెంటనే 100కు ఫోన్ చేయడంతో స ంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.



దేహశుద్ధికి గురైన మాయతి బాబు

## సెర్ప్ మండల్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో 4 కుట్టు మిషన్ కేంద్రాలు...

### ఏపిఎం పారిజాత వెల్లడి

**గద్వాల ప్రతినిధి మే 25 ప్రభాతవార్త :** సెర్ప్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో గద్వాల మండలంలో నాలుగు కుట్టు మిషన్ కేంద్రాలు ప్రారంభించినట్లు ఏపిఎం పారిజాతరెడ్డి శనివారం వెల్లడించారు స్కూల్ విద్యార్థులకు యూనిఫామ్స్ కుట్టుటకు మండలంలోని 4 కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని ఏపిఎం పారిజాత తెలిపారు. మండలంలోని పరుమల , అనంతపూర్, పూడూర్, లత్తిపురం, గ్రామాల్లో కుట్టు మిషన్ కేంద్రాలు ప్రారంభించడం జరిగిందన్నారు. మండలంలో మొత్తం 38 స్కూల్స్ కు గాను 4189 విద్యార్థులకు ఒక జత బట్టలు కుట్టడానికి పై సెంటర్స్ లలో మహిళలకు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలని అందరికి చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం పారిజాత రెడ్డి , దేవానంద్, సీసీఎస్ ఆనందమ్మ, లక్ష్మి, లక్ష్మినారాయణ, రంగన్న సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.



కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించిన ఏపిఎం పారిజాత రెడ్డి

## రైతులు విత్తనాలు కొనుగోలు చేసే ముందు జాగ్రత్తలు పాటించాలి

### మండల వ్యవసాయ అధికారిణి సునిత

**ఉప్పునుంతల,మే 25 ప్రభాతవార్త :** వర్షాకాలంలో సాగు చేసుకునే రైతులు విత్తనాలు కొనుగోలు చేసే ముందు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారిణి గద్వాల సునిత రైతులకు అవగాహన కల్పించారు. శనివారం మండల కేంద్రమైన ఉప్పునుంతల ఆగ్రో రైతు సేవ కేంద్రం ముందు రైతులకు అవగాహన కల్పించారు. రైతులు గుర్తింపు పొందిన డీలర్ వద్ద విత్తనాలు కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసే ముందు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు చేయుట విత్తనాలపై ఉన్న రేటు, కంపెనీ పేరు, ప్రభుత్వ గుర్తింపు పొందిందా లేదా చూసి కొనుగోలుచేసి, విత్తనాలు తయారు చేసిన తేదీ ఎంతవరకు ఎక్స్పైర్ (ముగిసే గడువు) లాంటి తేదీ చూసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు డీలర్ల వద్ద రసీదు తీసుకోవాలని, రసీదుపై డీలర్ సంతకం తీసుకోవాలని తీసుకున్న రసీదును పంటకాలం పూర్తయ్యేంత వరకు భద్రపరుచుకోవాలని రైతులకు సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే డీలర్లపై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. అవగాహన సదస్సులో మండల వ్యవసాయ అధికారిణి మంజుల, డీలర్లు చింతగాళ్ళ మల్లయ్య, నామని రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.



ఉప్పునుంతలలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎఓ గద్వాల సునిత

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 500 లీటర్ల వాటర్ ట్యాంక్ వితరణ...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 25 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 500 లీటర్ల వాటర్ ట్యాంక్‌ను నాగర్‌కర్నూల్ పాత రవితేజ పాఠశాల వెనుకభాగంలో ఉన్న శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయానికి అందించారు. ఈ కార్యక్రమానికి మాజీ గవర్నర్ రాధకృష్ణ ముఖ్య అతిథిగా హజరై లయన్స్‌క్లబ్ సభ్యులతో కలిసి దేవాలయానికి వాటర్ ట్యాంక్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ ప్రాంగణంలో ఇటీవల ప్రతిష్టించబడిన పంచాయతన శివలింగమునకు భక్తులు చేసే అభిషేకం, నీటి నిల్వ కోసం ఆలయ అర్చకులు అజయ్‌శర్మ కోరిక మేరకు ట్యాంక్‌ను అందిచామన్నారు. మరేమైనా అవసరాలను లయన్స్‌క్లబ్ సభ్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు దొడ్ల రాజవర్ధన్‌రెడ్డి, తెప్ప శ్రీనులు పాల్గొన్నారు.




వాటర్ ట్యాంక్ వితరణ చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

## దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించిన రెవెన్యూ అధికారులు

**ఉప్పునుంతల,మే 25 ప్రభాతవార్త :** మండలంలో శుక్రవారం రాత్రి గాలి బీభత్సానికి దెబ్బతిన్న ఇండ్లను, కోళ్ళ షెడ్‌ను శనివారం మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ తిప్పర్తి రాజేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. పిరట్వాన్‌పల్లి గ్రామానికి చెందిన వీరోజు శ్యాంసుందర్, తాళ్ళ నిరంజన్, రాయిచేడ్ గ్రామానికి చెందిన గొడుగు లింగమ్మకు చెందిన కోళ్ళ షెడ్, అయ్యవారిపల్లికి చెందిన బూరం రాములుకు ఇళ్లు దెబ్బతిన్నాయని తహసిల్దార్ శ్రీకాంత్ వివరించారు. మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాజేశ్వర్‌రెడ్డి పంచనామా మేరకు దాదాపు 5 లక్షల వరకు నష్టం వాటిల్లిందని పంచనామా నివేదికను జిల్లా కలెక్టర్లకు అందజేయనున్నట్లు తహసిల్దార్ శ్రీకాంత్ పేర్కొన్నారు.



## విత్తనాల కొనుగోలులో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

**లింగాల,మే 25 ప్రభాతవార్త :** రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి కోరారు. శనివారం మండల పరిధిలోని కొత్తచెరువు తండా, కొత్తకుంటపల్లి గ్రామాల్లో రైతులకు విత్తనాల కొనుగోలుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ లైసెన్స్ పొందిన డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసిన డీలర్ల వద్ద తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శివానంద్, సురేంద్రరెడ్డి రైతులు పాల్గొన్నారు.



విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎఓ నాగార్జునరెడ్డి

## బస్సును ఢీకొన్న ద్విచక్రవాహనదారుడు..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 25 ప్రభాతవార్త:**ఎదురుగా వస్తున్న బస్సును ద్విచక్ర వాహనదారుడు ఢీకొట్టడంతో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం మధ్యాహ్నం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయ కమాన్ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అచ్చంపేట వైపు నుంచి నాగర్‌కర్నూల్ వస్తున్న టీఎస్31టీ1211 నెంబరు గల పల్లె వెలుగు బస్సును నాగర్‌కర్నూల్ నుంచి కొల్లాపూర్ చౌరస్తా వైపు వెళ్తున్న టీఎస్09ఎఫ్ఆర్5783 నెంబరు గల ద్విచక్ర వాహనదారుడు ముందుర ఉన్న వాహనాన్ని ఓవర్ టెక్ చేస్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్ న బస్సును ఢీకొని తీవ్ర గాయాల పాలయ్యాడు. బల్మూర్ మండలం తుమ్మన్‌పేట గ్రామానికి చెందిన మల్లేష్‌గా స్థానికులు గుర్తించారు. గాయపడిన మల్లేష్‌ను స్థానికులు ఆటో సహయంతో నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇట్టి విషయంపై పోలీసులకు ఎలాంటి సమాచారం అందలేదని తెలిపారు.



ప్రమాదంలో గాయపడిన మల్లేష్

# మోడీ విధానాలు దేశ సమగ్రతకు పెను ప్రమాదకరం..

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు కృష్ణ

అమరచింత మే 25 ప్రభాతవార్త : భారతదేశ చరిత్ర కలిగిన దేశంలో ఎన్నడు లేని విధంగా పదేండ్ల నరేంద్ర మోడీ పాలనలో అమలు చేసిన విధానాలు దేశ ప్రజలకు ప్రమాదకరంగా మారాయని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, కృష్ణ అన్నారు. శనివారం అమరచింత మండల కేంద్రంలో మార్క్స్ భవనంలో ఏర్పాటుచేసిన ఉమ్మడి జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ సంస్థలకు అప్పజెప్పడం వల్ల దేశంలో దేశ సంపద అంబానీ, ఆదాని బడా సంస్థలకు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా అప్పజెప్పడం జరిగిందని ఆయన విమర్శించారు. గత ఎన్నికలలో నరేంద్ర మోడీ నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి పేద వాడి అకౌంట్లో 15 లక్షల వేస్తానని హామీ ఇచ్చిన ఇప్పటివరకు నల్లదనాన్ని ఎందుకు వెలికి తీయలేదని ఆయన ప్రశ్నించారు. అలాగే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఎన్ని భర్తీ చేశారో చెప్పాలని, పేదలకు ఇండ్లు, ఆరోగ్యం విద్య వైద్యం కల్పిస్తామని ఎన్నో వాగ్దానాలు చేసిన కేంద్ర ప్రభుత్వం అమలు చేయడంలో వైఫల్యం చెందిందని ఆయన అన్నారు. రాజ్యాంగ బద్ధంగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కుల రక్షణకై కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామ్య దేశంగా అన్ని వర్గాల ప్రజలకు రక్షించాల్సిన బిజెపి ప్రభుత్వం నిర్భంధాన్ని , మతాన్ని, కులాన్ని ప్రజల మధ్య చిచ్చు పెట్టడానికి బిజెపి ప్రభుత్వం ప్రయత్నింస్తుందని ఆయన విమర్శించారు. దేశంలో నరేంద్ర మోడీ అవలంబిస్తున్న నూతన ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా కార్యకర్తలు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరుణ్ కుమార్, సిహెచ్ రామచందర్, హనుమంతు , సాంబశివుడు , ప్రసాద్, సి రాజు, వెంకటేష్ , రాజన్న , సామేలు, దేవదానం, కొండారెడ్డి, శివారెడ్డి, చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.






అమరచింతలో మార్క్స్ భవనంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తరగతుల మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు కృష్ణ

## సమస్యల సాధనకు పోరాటాలే మార్గం..

### సిఐటియు రాష్ట్ర నాయకుడు కిల్లె గోపాల్

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 25 ప్రభాతవార్త :** కార్మిక వర్గం సమస్యల పరిష్కారం కోసం పోరాటాలే మార్గమని సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణ సిఐటియు రాజకీయ శిక్షణ తరగతులు జిల్లా కార్యాలయంలో బి.చంద్రకాంత్ అధ్యక్షతన నిర్వహించారు. వర్తమాన రాజకీయాలు అనే అంశంపై సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లెగోపాల్ మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి కార్మిక చట్టాలను యాజమాన్యాలకు అనుకూలంగా మార్చిందని, పెట్టుబడుదారుల లాభాలే లక్ష్యంగా వ్యవహరిస్తుందని, అందుకే పని గంటలు పెంచడం వారి లాభాల పెంపుదలకై కార్మిక చట్టాలను తుంగలో తొక్కడం, కార్మిక వర్గ శ్రమను దోచుకొని పెట్టుబడిదారులు కార్పోరేట్ దారులుగా మారుతున్నారని ఆరోపించారు. యాజమాన్యాలే కార్మిక సంఘాలను శాసించే స్థాయికి పాలకులు యాజమాన్యాలను ప్రోత్సహిస్తున్నారని , కార్మిక వర్గం ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, సిఐటియు విశిష్టత పద్ధతులు అంశంపై మాట్లాడుతూ కార్మిక వర్గ ఒకవర్గంగా సమైక్య పోరాటాలు చేయాలని, పాలక వర్గాలు పెట్టుబడిదారులు మిళితమై కార్మిక శ్రమ శక్తిని హరిస్తున్నారని, కార్మిక శ్రమతో వేలకోట్లు సంపాదిస్తున్న కార్పోరేట్‌దారులు వారికి అనుకూలంగా పాలక వర్గాలపై ఒత్తిడి చేసి చట్టాలను మార్చుకుంటున్నారని, కార్మికవర్గం చైతన్యవంతంగా పోరాటాలు నిర్వహించి పాలకవర్గాలను, పెట్టుబడిదారులను వెనక్కి నెట్టాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరద గాలన్న, సిఐటియు పట్టణ కన్వీనర్ రాజ్‌కుమార్, హమాలీ సంఘం నాయకులు గోనెల ఆంజనేయులు, గోనెల రాజు, గోకరి నరసింహులు, కృష్ణయ్య, ఫంక్షన్ హాల్ వర్కర్స్, యూనియన్ నాయకులు శ్రీను, శివ, ఆనంద్‌గౌడ్, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు సిద్ధమ్మ, అంజమ్మ, ఖైరునిశబేగం, ఏనుగొండ హమాలీ సంఘం నాయకులు, సాయిలు, సిడబ్ల్యుసి గోదాం నాయకులు కేశన్న తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కిల్లె గోపాల్

## ఉపాధి హామీ చట్టాన్ని వ్యవసాయ కూలీలు రక్షించుకోవాలి

**ఆత్మకూరు మే 25 ప్రభాతవార్త :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పథకం ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసేందుకు కుట్రలు పండుతుందని ఈ చట్టాన్ని వ్యవసాయ కూలీలు ఐక్యంగా ఉండి రక్షించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి ఎస్ రాజు తదితరులు విజ్ఞప్తి చేశారు ఈ మేరకు శనివారం రోజు వారు ఆత్మకూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గడచిన పది సంవత్సరాలుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం అమలుపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించకపోగా గత పది సంవత్సరాలలో ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గిస్తున్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గర్తించాలని వారు కోరారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా దేశ వ్యాప్తంగా కోట్లాదిమందికి పట్టెడన్నం దొరుకుతున్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి కూలీలకు సంవత్సరంలో 210 దినాలను కచ్చితంగా కల్పించాలని ప్రతిరోజు 600 రూపాయల వేతనంతో కూడిన పని కల్పించి వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని వారు కోరారు వ్యవసాయ కూలీలకు పనులు నిర్వహిస్తున్న ప్రాంతాలలో మెడికల్ టెంట్లు పలువు, పారా తదితర వాటిని ప్రభుత్వమే విధిగా సరఫరా చేసి కూలీలకు రక్షణ కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పేదలకు అన్నం పెడుతున్న ఉపాధి హామీ పథకాన్ని పటిష్ట పరిచేందకుగాను చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లుగా వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల పనులను పూర్తి చేయాలి

### మునగాల, ఇటిక్యాల గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల పనులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్

**ఇటిక్యాల,మే 25 ప్రభాతవార్త :** వచ్చేనెల జూన్ 10వ తేదీలోగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న మౌలిక వసతుల పనులను పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మండల పరిధిలోని మునగాల, ఇటిక్యాల గ్రామాలలోని ప్రభుత్వ కొనసాగుతున్న మౌలిక వసతుల పనులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులైన మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, పాతబడిన తలుపులు కిటికీలను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేయడం, అలాగే వర్షం నీటికి ఇబ్బందులు ఉన్న భవనాన్ని మరమ్మతులు చేయడం వంటి పనులను జూన్ 12న పాఠశాలలు ప్రారంభం కానుండగా పదవ తేదీలోగా మండల పరిధిలోని పెండింగ్‌లో గల పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తీర్మాణం ద్వారా నిధులు కేటాయింపుల ప్రకారం సకాలంలో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా మౌలిక వసతుల పనులను పూర్తి చేయించేలా చూడాలని ఎంపిడిఓ, ఇరిగేషన్ శాఖ, మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి డాక్టర్, సిబ్బంది హాజరు వివరాలను సిబ్బంది ద్వారా వైద్య సేవలపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ మహ్మద్ అజార్ మోహియుద్దిన్, ఎంపిఓ భాస్కర్ యాదవ్, ఎంఈఓ రాజు, ఇరిగేషన్ శాఖ ఏఈ వెంకటేశ్వరరావు, గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



మునగాలలో ప్రభుత్వ పాఠశాల మౌలిక వసతుల పనులను అడిగి తెలుసుకుంటున్న జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

## అకాల వర్షానికి ఆత్మకూరులో అంధకారం..

**ఆత్మకూరు మే 25 ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంతో పాటుగా మండలంలోని వివిధ గ్రామాలలో రేయింబళ్లు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో అంధకారం నెలకొంది శుక్రవారం రాత్రి ప్రారంభమైన వర్షాలు దాదాపు గంటసేపు గాలివాన బీభత్సంగా కొరడంతో పట్టణంలోని ఆయా కాలనీలలో చెట్లు విరిగిపోయి విద్యుత్ స్తంభాలు పడిపోయి పాదచారులకు ఆటంకం కూడా కలిగించాయి మండలంలోని గుంటిపల్లి మేడిపల్లి జూరాల తదితర గ్రామాలలో ఆకాల వర్షానికి 33/11 కెవి విద్యుత్ సరఫరా లేక ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు అమరచింత ఆత్మకూరు ప్రధాన రహదారిపై జీవనోపాధి నిమిత్తం పలువురు తాత్కాలిక టెంపుల్ ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు నిర్వహిస్తుండో గాలివాన బీభత్సానికి రేకులతో కూడిన డబ్బులు సైతం గాలికి ఎగిరిపోయి నివాస ప్రాంతాలపై పడిపోవడంతో వ్యాపారస్తులు ప్రాణాల అరచేతిలో పెట్టుకొని గడపడం విశేషం పట్టణంలోని ఎంపీడీఓ ఎమ్మార్వో కార్యాలయ ఆవరణ లో గత 50 ,70 సంవత్సరాల క్రితం ఉన్నటువంటి చెట్లు ఎక్కడికక్కడే విరిగిపోవడంతో విద్యుత్ వైర్లు తెగిపోవడంతో పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి విద్యుత్ స్తంభా లు పడిపోవడంతో శనివారం కూడా విద్యుత్ అధికారు లు సమయానికి స్పందించగా విద్యుత్ పనులను పునరుద్ధరణ చేయకపోవడంతో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తీవ్ర విమర్శల వర్షం గుప్పిస్తున్నారు.



ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో విరిగిపోయిన చెట్లు



అమరచింత ఆత్మకూరు ప్రధాన రహదారిపై వేసుకున్న డబ్బాలు గాలికొట్టుకుపోతున్న దృశ్యం

## 1 లక్ష 50 వేల రూపాయల ఎల్ఓసి లెటర్‌ను అందజేసిన ఎమ్మెల్యే..



**గద్వాల ప్రతినిధి మే 25 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామానికి చెందిన బి.గోవర్దన్ తండ్రి బి. నగేష్ కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం మంజూరు అయిన 1 లక్ష 50 వేల రూపాయల ఎల్ఓసి లెటర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా గోవర్దన్ కు శనివారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్దకల్ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ జడ్పీటీసీ భాస్కర్ , బండి చిన్న తిమ్మన్న, బిజ్వారం గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమర్‌నాథ్ యాత్రకు బయలుదేరిన కల్వకుర్తి యువకులు...




**కల్వకుర్తి, మే 25 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణానికి చెందిన యువకులు గత 10 రోజుల క్రితం ద్విచక్ర వాహనాలపై 6 మంది యువకులు సాయికుమార్, అనిల్‌కుమార్, మకాం భాను, వినోద్, మాధవరెడ్డిలు లడక్ చేరుకున్నట్లు వారు తెలిపారు. ద్విచక్ర వాహనాల మీద ప్రయాణం చేస్తూ సురక్షితంగా లడక్ వరకు చేరుకున్నామని, త్వరలోనే అమర్‌నాథ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకొని పరమశివుడిని దర్శించుకుంటామన్నారు. యువకులు క్షేమంగా అమర్‌నాథ్‌యాత్రకు విజయవంతంగా చేరుకోవాలని బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారని యాత్రకు బయలుదేరిన యువకులు పేర్కొన్నారు.

## ఈనెల 28న సౌరమ్మ జాతర ఉత్సవాలు

**అమరచింత మే 25 ప్రభాతవార్త :** అమరచింత మున్సిపల్ కేం ద్రంలోని వెలసిన శ్రీ సౌరమ్మ జాతర ఉత్సవాలు ఈనెల 28న మంగళవారం రోజు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు ఏకే వెంకటేశ్వర్ రెడ్డి, శనివారం ఒక ప్రకటనలో తెలిపారు సోమవా రం రోజు శ్రీ సౌరమ్మ అమ్మవారి ఆభరణాలు ఊరేగింపుతో పాటు దేవాలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నా మని ఆయన తెలిపారు. మంగళవారం సౌరమ్మ జాతర ఉత్స వాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## ప్రశాంతంగా కొనసాగుతున్న యూజీ పరీక్షలు



**అలంపూర్ మే 25 ప్రభాతవార్త :** పాలమూరు యూనివర్సిటీ పరిధిలో యూజీ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి శనివారం వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ ఎల్‌విఆర్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ పరీక్షా కేంద్రాన్ని చీఫ్ సూపరింటెండెంట్ డా. రవి కుమార్ పర్యవేక్షించారు. ఉదయము సెకండ్ సెమిస్టర్ పరీక్షకు 185 విద్యార్థులకు గాను 167 మంది, మధ్యాహ్నం పరీక్షకు 175 విద్యార్థులకు గాను 168 మంది విద్యార్థులు హాజరయ్యారని 25 మంది గైర్హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ డా. రవికుమార్ తెలిపారు.

## ఆయిల్ మిల్లును సందర్శించిన ప్లానింగ్ బోర్డు రాష్ట్ర ఉపాధ్యక్షుడు



**ఇటిక్యాల,మే 25 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బీచుపల్లి ఆయిల్ మిల్లును శనివారం రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు డా. చిన్నారెడ్డి సందర్శించారు. ఆయిల్ మిల్లులోని ఆయిల్ పామ్ చెట్లను పరిశీలించి వాటి పెంపకం గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# డీలర్లకు ప్రభుత్వం తరపున ప్రోత్సాహం

◆ రైతులకు నాసిరకం విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు
◆ వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్





విత్తనాలు అమ్మే డీలర్లలు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి మే25 ప్రభాతవార్త:** రైతులు దళారుల చేతుల్లో మోస పోకుండా అధిక దిగుబడి లాభసాటి వ్యవసాయం చేసుకునే విధంగా వ్యవ సాయ అధికారులు అవగాహన కల్పించాలని నాణ్యత లేని నాసిరకం విత్త నాలు, ఎరువులు సరఫరా చేస్తే నిత్యావసర వస్తువుల చట్టం 1955, వ్యవ సాయ సాంకేతిక చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ హెచ్చరించారు. శనివారం ఉదయం ఐ.డి.ఒ.సిలోని సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనాలు, ఎరువుల డీలర్లు, వ్యవసాయ అధికారులకు వానాకాలం–2024 పై ఏర్పాట్లు ,చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. రైతులు కష్టపడి లాభదాయక వ్యవసాయం చేసేందుకు కృషి చేస్తారని, వారికి వ్యవసాయ అధికారులు కావచ్చు, డీలర్లు కావచ్చు సరైన సలహాలు సూచనలు ఇచ్చి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు వాడే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు సేంద్రియ ఎరువులు అయిన మొలాసిన్ ఆధారిత ఎరువులు, పచ్చరొట్ట, చెరువు మట్టి వంటి ఎరువులు అధికంగా వాడి భూసారం పెంచే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతుల పొలాలు పరిశీలించి ఎలాంటి పంట వేయాలి, పాటించాల్సిన పద్ధతులు ఎంటి అనేవి రైతుకు వివరించాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు ప్రతి రైతుతో ఒక అనుబంధాన్ని ఏర్పరుచుకొని గత సంవత్సరం సాగు చేసిన పంట, వాటి దిగుబడి, పొలం యొక్క తీరును తెలుసుకొని లాభసాటి పంట దిగుబడి వచ్చే విధంగా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సలహాలు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. డీలర్లకు ప్రభుత్వం తరఫున ఖచ్చితంగా ప్రోత్సాహం ఉంటుందని ,నిబంధనలు పాటించుకుంటే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. సబ్సిడీ ఎరువులను ఖచ్చితంగా ఈ – పాస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మాల్సి ఉంటుందన్నారు. ప్రతి డీలర్ షాప్‌లో స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్, రైతులకు ఎరువుల సరఫరా రిజిస్టర్‌లు విధిగానిర్వహించాలని సూచిం చారు. వ్యవసాయ అధికారులు ప్రతి డీలర్ షాప్ ను సందర్శించి రిజిస్టర్ లు పరిశీలించారు రోజువారీ నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. ఈ అవగా హన సదస్సులో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి డి. చంద్రశేఖర్ మాటాడుతూ దళారులు రైతుల వద్దకు వచ్చి తక్కువ ధరకు మేలురకం విత్తనాలు ఇస్తామని ప్రచారం చేస్తుంటారని ఇలాంటి వారిని రైతుకు నమ్మవద్దని సూచించారు. విత్తన ప్యాకెట్ పైలేబుల్ లేకుండా,ప్యాకింగ్ లేకుండా ఉన్న విత్తనాలను తీసుకోవద్దని ఎక్కడైనా ఇలాంటి వారు వస్తే వెంటనే కేసులు బుక్ చేయించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన రిజిస్టర్డ్ డీలర్ల నుండి మాత్రమే విత్తనాలు కొనాలని ప్రతి ప్యాకెట్ పైన లేబుల్ తో పాటు కంపెనీ పేరు, గడువు పూర్తి తేదీలను పరిశీలించాలని సూచించారు. ప్యాకెట్ సరిగ్గా లేకున్నా, లేబుల్ లో తేడా కనిపించిన వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. బీటీ 3 పత్తి విత్తనాలను నిషేధించడం జరిగిందని, ఎట్టిపరిసితుల్లో బీటీ 3 విత్తనాలు వాడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ముఖ్యమైన విషయాల పై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ విస్తీర్ణాధికారులను సూచించారు. డీలర్లు రైతులకు విత్తనాలు ఇచ్చేటప్పుడు బిల్లు పైన రైతు పేరు, తండ్రి పేరు, ఫోన్ నెంబర్ తో పాటు విత్తన కంపెనీ పేరు, క్రమ సంఖ్య తదితర పూర్తి వివరాలు నమోదు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, వ్యవసాయ ఎ.డిలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణాధికారులు, డీలర్లు పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**గద్వాల ప్రతినిధి మే 25 ప్రభాతవార్త:** విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న రెగ్యులర్, ఆర్టిజన్స్, పిస్ రేట్ , సెక్యూరిటీ గార్డ్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో డిఈ కార్యాలయంలో సబ్ ఇంజనీర్ మహేష్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు. ఏ వెంకటస్వామి, వివి నరసింహ, విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న రెగ్యులర్ ఆర్టిసన్ , అన్ మెన్ పీస్ రేట్, సెక్యూరిటీ గార్డ్ కార్మికుల సమస్యలపై యూనియన్ గా ఫిబ్రవరి 26న యాజమాన్యం దృష్టికి తీసుకువాచ్చామని, కానీ ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా కార్మిక వర్గ సమస్యల పట్ల నిర్లక్ష్యం వీడి సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆర్టిజన్ కార్మికులందరికీ విద్యా, అర్హత ను బట్టి జేఎల్ , జేపిఏ జూనియర్ అసిస్టేంట్ , ఆఫీసు, సభార్డినేట్, సబ్ ఇంజనీర్ తదితర రెగ్యులర్ పోస్టులకు కన్వర్షన్ ఇవ్వాలని , అన్ మ్యాన్ వ్యవస్థను రద్దు చేసి అట్టి కార్మికులను సంస్థల్లో విలీనం చేసుకుని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. పీపీ రేట్ కార్మికులకు సంబంధించి వారి యొక్క సేవలను గర్తించి సంస్థల్లో విలీనం చేసుకుని ఆర్టీ సన్స్‌గా గుర్తించాలని , అంతలోపు కనీస వేతనం జీవో అమలు చేసి కనీస వేతనాలు ఈఎస్ఐ పిఎఫ్, మెడికల్ క్రెడిట్ కార్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ ఉద్యోగులకు సంబంధించి విద్యుత్ సంస్థల్లో ఉద్యోగులకు ఈపిఎఫ్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని 2023 జూలై 23 డి ఎ ఏరియన్స్ 2024 జనవరి 1 డి ఏ వెంటనే విడుదల చేయాలని , కురుణ్య నియమకాల్లో పాత నిబంధనల ప్రకారం విద్యా అర్హత కు తగ్గ ఉద్యోగం ఇవ్వాలని , గతంలో జరిగిన 2010,2014,2018 పిఆర్సిలతో ప్రతి క్యాడర్ యొక్క టైం స్కేలును పెంచి అమలు చేసారు.కానీ 2022 పిఆర్సిలో టైం స్కేల్ పెంచకుండా 2018 సంవత్సరంలో ఉన్న స్కేల్ ని పొందుపరిచారని దీనివల్ల 2022 ఏప్రిల్ 1 తర్వాత ఉద్యోగం పొందిన ఉద్యోగులకు తీరని నష్టం జరిగిందని కావున వెంటనే 2022 పిఆర్ సి నీ పునర్ సమీక్షించాలని, ఉద్యోగులందరికి ఆర్టిసీ తరహాలో కోటి రూపాయల టర్మ్ ఇన్సూరెన్స్ చేయాలని డిమాండ్ చేశారు విద్యుత్ కార్మికుల సమస్యలను కాలయాపన చేయకుండా , సకాలంలో పరిష్కరించకపోతే సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ పాల్గొన్నారు.



డీఈకి వినతి పత్రం ఇస్తున్న సీఐటియూ నాయకులు

## పోలీసు అధికారులతో న్యాయమూర్తుల సమావేశం



పోలీస్ అధికారులతో సమావేశమైన జిల్లా న్యాయమూర్తి

**గద్వాల ప్రతినిధి మే25 ప్రభాతవార్త:** వచ్చే నెల 8వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం తీయాలని జిల్లా న్యాయమూర్తి కే. కుష అన్నారు. శనివారం సాయంత్రం కోర్టు ఆవరణలో నిర్వహించిన పోలీసు అధికారుల సమావేశంలో న్యామూర్తి మాట్లాడారు. రాజీ కాదగిన క్రిమినల్ కేసులతో ఇరువర్గాల వారిని రాజీ కుదర్చి ఎక్కువ సంఖ్యతో కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలని ఆయన పోలీసులను కోరారు. రాజీమార్గమే రాజ మార్గమని, కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరగకుండా సమయం వృధాకాకుండా రాజీ ద్వారా కేసులు పరిష్కరించుకొనేలా కృషి చేయాలన్నారు. ఇందుకు పోలీసులు కూడా సహకరించాలన్నారు ఎక్కువ సంఖ్యలో కేసులు రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో పరిష్కారం అయ్యేలా ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలన్నారు. జిల్లా న్యాయమూర్తి ఉదయ్‌నాయక్,డీఎస్పి సత్యనారాయణ, అడిషనల్‌పబ్లిక్ ప్రాసిక్యూటర్ త్రిపాటి,ఎపిపిలు సృజన,భవాని, సీఐ భీమ్ కుమార్, ఆయా స్టేషన్ల ఎస్ఐలు , కానిస్టేబుళ్ళు, లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



**భూత్పూర్,మే 25,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మద్దిగట్ల గ్రామానికి చెందన బండమీది బాబు(50),పల్లె శ్రీకాంత్(25)ల కుటుంబాలను కాంగ్రెస్ నేతలు శనివారం పరామర్శించి మృతుల కుటుంబ సభ్యుల్ని ఓదార్చారు.పరామర్శించిన వారిలో భూత్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,భూత్పూర్ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి తదితరులున్నారు. మహబూబ్‌నగర్ రూరల్ పరిధిలోని ధర్మాపూర్‌కు సమీపంలో ఆల్ మదీనా బీఈడీ కళాశాలకు ఎదురుగా ఉన్న రాయిచూర్ రోడ్‌పై దేవరకద్ర నుంచి మహబూబ్‌నగర్ వైపు మోటార్ బైక్‌పై వస్తున్న మామ అల్లుళ్ళు బండమీది బాబు,పల్లె శ్రీకాంత్‌లను మహబూబ్‌నగర్ నుంచి రాయిచూర్ వైపు వెళ్లే లారీ ఢీకొట్టడంతో మోటార్‌బైక్‌పైవస్తున్నఇరువురు అక్కడికక్కడే మృతిచెందిన విషయం విధితమే.

## ఎంపీడీఓకు వినతి

**అమరచింత మే25 ప్రభాతవార్త:** అమరచింత మండల పరిధిలోని సింగంపేట, మస్తీపూర్, కృష్ణంపల్లి గ్రామాలకు ఎంపిటిసి స్థానం కొనసాగుతుంది శనివారం అమరచింత మండల పరిధిలోని ఆ గ్రామాల ఎంపిటిసి సెగ్మెంట్ మార్చాలని డిమాండ్ చేస్తూమూడు గ్రామల ప్రజలు ఎంపిడిఓ శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు.అలాగే తెలంగాణరాష్ట్రంలో జరగబోయే ఎన్నికలలో మండలం లోని నందిమల్ల ఎక్స్ రోడ్, కృష్ణం పల్లి, చంద్ర ఘడ్ గ్రామాలను కలిపి నూతన ఎంపిటిసి సెగ్మెంట్ ఏర్పాటు చేయాలని మూడు గ్రామాల ప్రజలు ఎంపిడిఓను కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# రెండోరోజు ప్రశాంతంగా సప్లిమెంటరీ పరీక్షలు

◆ ఆంగ్ల పరీక్షలకు 158 మంది గైర్హాజరు
◆ డిఐఈఓ శ్రీధర్ సుమన్

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 25 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా రెండోరోజు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా. శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలో రెండో రోజు ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష నిర్వహించబడింది. 21 పరీక్షా కేంద్రాలలో మొదటి సంవత్సరం మొత్తం 1798 మంది విద్యార్థులకు గాను 1689 మంది హాజరయ్యారు. 10 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. హాజరైన వారిలో మొత్తం ప్రథమ సంవత్సరం 1535 జనరల్, 154 ఒకేషనల్ విద్యార్థులున్నారు. రెండవ సంవత్సరం మొత్తం 558 మంది విద్యార్థులకు గాను 509 మంది హాజరయ్యారు. 490 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. హాజరైన వారిలో మొత్తం ద్వితీయ సంవత్సరం 461 జనరల్, 48 ఒకేషనల్ విద్యార్థులున్నారు. రెండో రోజు డీఈసీ బృందం పలు ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలల కేంద్రాలను సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. కేంద్రాల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా సూచనలు చేశారు. ఇంటర్ బోర్డు నియమ నిబంధనల మేరకు పరీక్షలు ఉదయం 9 గం.లనుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు మధ్యాహ్నం 2.30 గం.ల నుండి 5.30 గం.ల వరకు నిర్వహించారు. తొలిరోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్ష సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా తగు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచేలా చర్యలు చేపట్టారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం చీఫ్ సూపరింటెండెంట్లు, అడిషనల్ సీఎస్ డిపార్టుమెంటల్ అధికారులు, కస్టోడియన్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, డీఈసీ సభ్యులు ఉమామహేశ్వర్, రవిందర్ తదితర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కౌంటింగ్ సిబ్బందికి అవగాహన కల్పించాలి

● జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జి.రవినాయక్



**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 25 ప్రభాతవార్త :** జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ ఆధ్వర్యంలో కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చే మాస్టర్ ట్రైనర్స్‌కు శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రవినాయక్ మాట్లాడుతూ సోమవారం నిర్వహించనున్న కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమంలో పాల్గొనే సిబ్బంది అందరికి కూడా కౌంటింగ్ ప్రక్రియపైన పూర్తిస్థాయి అవగాహన కల్పిం చాలని తద్వారా జూన్ 4వ తేదీన ప్రక్రియ విజయవంతం చేసే బాధ్యత మీ పైననే ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఇతర శిక్షణ అధికారులు బాలుయాదవ్, బైకాని దూకుడు శ్రీనివాస్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# శనైశ్చరస్వామి సేవలో ఉజ్జయిని పీఠాధిపతి

## ప్రత్యేక తిలతైల అభిషేక పూజలు



శనీశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఉజ్జయిని పీఠాధిపతి

**బిజినేపల్లి,మే 25 ప్రభాతవార్త:** నందివడ్డెమాన్ గ్రామంలో శ్రీపార్థ సప్త శనీశ్వర ఆలయంలో శనివారం ఉదయకాల సేవలో ఉజ్జయిని పీఠాధిపతి శ్రీమద్ ఉజ్జయిని సదర్మ సింహ శ్రీశ్రీశ్రీ 1008 జగద్గురు సిద్ధలింగ రాజదేశికేంద్ర శివాచార్య భగవత్పాదులు శనీశ్వర మహా స్వామి స్వామివారికి ప్రత్యేక తిల తైలాభిషేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి, శ్రీశైల దేవస్థాన ఉప ప్రధాన అర్చకులు గవ్వమఠం శ్రీశైలం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ఈ భక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. పీఠాధిపతి స్వామి వారికి పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. పీఠాధిపతి స్వామి వారికి నువ్వు నూనె, జిల్లెడుపూలు, ఆకులు, జమ్మిఆకు, నవధాన్యాలు, జలాభిషేక పూజలు విశేషంగా నిర్వహించారు. అనంతరం బ్రహ్మసూత్రము గల పరమేశ్వరుని నందీశ్వరుని దర్శించారు. ఈ ప్రాంత భక్తులు స్వామివారిని కొలిచిన వెంటనే జన్మరిత్యా, గోచార రిత్యా ఉన్న అర్ధాష్టమశని, అష్టమశని, ఏలినాటి శని గ్రహదోష పరిహారం చెంది, విశేష ఫలితాలను శనీశ్వరస్వామివారు భక్తులను అనుగ్రహిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో నెలకొని ఉన్న దేవాలయాల విశిష్టతను వైభవం గురించి వివిధ భాషలో ఆయనకు వివరించారు. కాకతీయుల కాలంనాటి పరిపాలనలో 12 దశాబ్దంలోని సామంత రాజులు గోన బుద్ధారెడ్డి, గోన గన్నారెడ్డి ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలో ఈ ఆలయాల నిర్మాణం జరిగిందని, తిరిగి 2000 సంవత్సరంలో పున: ప్రతిష్ట శనేశ్వర దేవాలయం జరిగిందని వివరించారు. పూర్వ కాలం లోనే బ్రహ్మసూత్రము గల పరమశివుడు ఈ ప్రాంతంలో వెలిశాడని, నందీశ్వరుడు, మహా గణపతి స్వామివారు, గ్రామంలో శ్రీ లక్ష్మి చెన్న కేశవస్వామి దేవాలయం, త్రికూట ఆలయం, గౌరమ్మ దేవాలయం, కాళీమాత దేవాలయం, హనుమాన్ దేవాలయాలను నెలకొల్పారని, అప్పటినుండి నేటివరకు ప్రతిరోజు బ్రహ్మముహూర్తం కాలం నుండి ప్రదోషకాలం వరకు త్రికాల సంధ్య పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అన్ని రకాలపూజలు నిత్యం జరుగుతున్నాయని, బ్రహ్మోత్సవాలు కూడా జరుగుతాయని పీఠాధిపతికి వివరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు గవ్వమఠం ఉమ్మయ్య, శాంతికుమార్, మల్లికార్జున్, జయంత్‌సాయి సృజన్, విశ్వ ఆరాధ్య, ఆలయ చైర్మన్ వి. గోపాలరావు, కమిటి సభ్యులు అడ్వకేట్ వీరశేఖరాచారి, ప్రభాకర్, పుల్లయ్య, గ్రామపెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ధరణి దరఖాస్తులు క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి



దరఖాస్తుల పరిష్కారం పురోగతిపై ఆరా తీస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి మే25 ప్రభాతవార్త:** ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ స్థానిక ఆర్డీఓ కార్యాలయాన్ని సందర్శించి ధరణి దరఖాస్తుల పరిష్కారం పురోగతిని ఆన్లైన్‌లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తహసిల్దార్లు, ఆర్డీఓ లాగిన్‌కు వచ్చిన ధరణి దరఖాస్తులు క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఎప్పటికప్పుడు కలెక్టర్ లాగిన్‌కు పంపిం చాలని సూచించారు. ఆర్డీఓ పద్మావతి, కలెక్టరేట్, ఆర్డిఓ కార్యాలయ సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

## గద్వాల అయిజ రహదారిపై పోలీసుల ఉదారత



**అయిజ మే 25 ప్రభాతవార్త:** పట్టణానికి సమీపంలో కట్టకింది తిమ్మప్ప దేవాలయం సీమపంలోని అయిజ గద్వాల రోడ్డు పై సిక్స్ వే రోడ్డు దగ్గర ఉన్న గుంతలకు మట్టి తరలించి ఉదారతను చాటుకున్న స్థానిక ఎస్సై విజయభాస్కర్ , పోలీసులు బీటీ రహదారిపై మెకాటి లోతు గుంతలు పడటంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని గుంతలకు మట్టి తరలించడంతో పాటు జెసిబి సహాయంతో చదును చేయించారు. బీటీ రోడ్డు రెన్యువల్ చేయాల్సిన అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడంతో వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఎస్సై గుంతలకు మట్టిని తరలించడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ డి అధికారులు పట్టించుకోక పోయినా పోలీస్ శాఖ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోని గుంతలకు మట్టి తరలించడంతో ఎస్సై, సిబ్బందికి వాహన చోదకులు పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



యూసుఫ్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న పిఎసిఎస్ చైర్మన్

**బిజినేపల్లి, మే 25 ప్రభాతవార్త:** మమ్మాయిపల్లి గ్రామానికి చెందిన యూసుఫ్ (35) గుండెపోటుతో శనివారం ఆకస్మికంగా మృతి చెందడంతో బాధిత కుటుంబానికి పిఎసిఎస్ చైర్మన్ ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎదిగే వయసులో కుటుంబానికి అండగా ఉండాల్సిన యువకుడి అకాల మరణం ఆ కుటుంబానికి తీరని లోటును మిగిల్చిందని విచారం వ్యక్తం చేశారు.యూసుఫ్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉండి ఆదుకుంటామని భరోసా కల్పించారు. అనంతరం మృతుని తండ్రికి పిఎసిఎస్ చైర్మన్ బాలరాజుగౌడ్ పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి గుండెధైర్యం చెప్పారు. ఆయన వెంట జడ్పీటిసి హరిచరణ్‌రెడ్డి, నాయకులు గంగనమోని రాములు, ఇండ్ల శ్రీనివాసులు, సలీం, గిరిజా శంకర్, జహంగీర్ తదితరులు ఉన్నారు.

## పురుగులమందు తాగి మహిళా బలవన్మరణం

**రేవల్లి మే 25 ప్రభాతవార్త:** రేవల్లి గ్రామానికి చెందిన టప్ప బంగారమ్మ 43 సంవత్సరాల మహిళా తన భర్త వెంకటస్వామి ఇరువురు చీటికి మాటికి డబ్బులు విషయంలో తరచుగా గొడవపడేవారు, అదేవిధంగా శుక్రవారము సాయంత్రం ఏడు గంటల సమయంలో ఇరువురు ఇద్దరు భార్యభర్తలు కూలి డబ్బుల విషయంలో కూడా గొడవ పడగా , బర్త డబ్బులు లేవని చెప్పి ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాత్రి 9 గంటల సమయంలో ఇంటికి వచ్చేసరికి భార్య తనతో నేను పురుగుల మందు తాగాను నన్ను ఆసుపత్రికి తీసుకువెళ్ళు అని చెప్పడంతో వెంటనే వెంకటస్వామి, తన భార్య బంగారమ్మను రేవల్లి ప్రభుత్వ ఆసుపత్రి తీసుకోచ్చారు. కానీ పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడ నుండి నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున సమయంలో మణించింది మృతురాలికి ఒక కొడుకు ఒక కూతురు ఉన్నారని, తమ తల్లి తండ్రులు తరచుగా గొడవపడే వారని, ఆ విషయంలో నే క్షణికావేశంలో పురుగుల మందు తాగి తమతల్లి మరణానికి పాల్పడింది కొడుకు ఆంజనేయులు ఫిర్యాదు మేరకై కేసు నమోదు చేసినట్టు రేవల్లి ఎస్సై తిరుపతి రెడ్డి తెలిపారు.అలాగే పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు చెప్పారు.

## విత్తనాల కొనుగోలులో అప్రమత్తత అవసరం

**బిజినేపల్లి,మే 25 ప్రభాతవార్త:** పత్తి విత్తనాలు కొనుగోలులో రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి నీతిరెడ్డి సూచించారు. ఖానాపూర్ గ్రామంలో శనివారం ఏఓ పంట పొలాల వద్ద రైతులకు, రైతు కూలీలకు ప్రస్తుత వానాకాలం సీజన్ ప్రారంభం దరిమిల నకలీ విత్తనాలను కొనుగోలు చేయకుండా లైసెన్స్ పొందిన డీలర్ షాపుల వద్ద విత్తన కొనుగోలు చేపట్టాలన్నారు. వివిధ కంపెనీల పేరుతో రైతులకు విక్రయించే పత్తి విత్తనాలు ప్రభుత్వ గుర్తింపు అమ్మకానికి పర్మిషన్ వంటి అన్ని రకాల అంశాలను పరీక్షించివిధిగా కొనుగోలు రసీదును తీసుకొని భద్రపరచుకోవాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా నకిలీ విత్తన అమ్మకాలు కొనసాగితే వ్యవసాయ అధికారులకు గాని పోలీసులకు గాని సమాచారం అందించాలని కోరారు. నకిలీ విత్తనాలు అమాయకులైన రైతులకు అంటగట్టినట్లు గుర్తిస్తే వారిపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆమె వెంటఏఈఓశారద తదితరులు పాల్గొన్నారు.



నకిలీ విత్తనాలు అమ్మకాలపై అవగాహన కల్పిస్తున్న ఏఓ నీతిరెడ్డి

# డికె అరుణకు అభినందనల వెల్లువ

## మహబూబ్‌నగర్‌లో ఆమె ఇంటివద్ద కోలాహలం



**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 25 ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు సమీపిస్తున్న వేళ పాలమూరు బిజెపిలో జోష్ పెరుగుతుంది. ఆ పార్టీ ఎంపి అభ్యర్థి డికె అరుణమ్మ గెలుపు ఖాయమంటూ సర్వేలన్నీ అనుకూలంగా వస్తుండడంతో పార్లమెంట్ పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన బిజెపి శ్రేణులు అరుణమ్మను కలుస్తూ ప్రత్యేక అభినందనలు చెబుతున్నారు. తాజాగా శనివారం మహబూబ్‌నగర్‌లోని అరుణమ్మ నివాసానికి బిజెపి శ్రేణులు క్యూ కట్టారు. జడ్చర్ల, నవాబ్‌పేట, రుద్రారం, దేవరకద్ర, కొత్తకోట, మదనాపురం, దుప్పల్లి, షాద్‌నగర్, కేశంపేటతో పాటు ఇతర ప్రాంతాల నుంచి తరలివచ్చిన బిజెపి నాయకులు, కార్యకర్తలు అరుణమ్మను కలిసి అభినందనలు తెలిపారు. శాలువాలతో సత్కరించి తమ అభిమాన నేత గెలుపు ఖాయమన్న సంతోషాన్ని వ్యక్తం చేశారు. బిజెపి శ్రేణుల రాకతో అరుణమ్మ నివాస ప్రాంగణంలో పండగ వాతావరణం నెలకొంది.

# నాణ్యమైన విత్తనాలతోనే అధిగ దిగుబడి

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. నకిలీ విత్తనాలు అమ్మే వారి గురించి రైతులు, ఇతర పైరులు ఎవరైనా సరే సమాచారం ఇస్తే వ్యవసాయ శాఖ, టాస్క్ ఫోర్స్ యంత్రాంగం సహాయంతో వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. నకిలీ విత్తనాలు నాటితే పంట కోసం నాలుగైదు నెలలు పొలంలో కష్టపడి ప్రయోజనం ఉండదన్నారు. అందుకే ముందు జాగ్రత్తగావిత్తనాలు కొనుగోలుచేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వ్యవసాయ అధికారులు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అవగాహన కార్యక్రమానికి వచ్చిన రైతులందరూ తమ గ్రామంలోని మిగతా రైతులకు కూడా ఇక్కడ తెలియజేసిన అంశాలు చెప్పి అందరూ మంచి పంటలు సాగు చేసుకునేలా సహకరించాలని కోరారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో రైతులకు విత్తనాల కొనుగోలు,ఇతర అంశాలపైఅవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, ఏ డి ఓ సంగీత లక్ష్మి, ఏఓ ప్రతాప్ కుమార్, ఏఈఓ లు, రైతులు పాల్గొన్నారు.

# వనపర్తిలో వర్గపోరు

మొదటి పేజీ తరువాయి భాగం..

కొందరి వ్యవహారశైలి కిందిస్థాయి క్యాడర్ కార్యకర్తలకు తలనొప్పిగా మారింది. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నుంచి బలంగానే ఉంది. కానీ గతంలో నాయకుల మధ్య కొంత సమన్వయం లోపించడంతో నియోజకవర్గంలో కొందరు కొత్తరాగం అందుకున్నారు. అందులో నుంచే హటావో బచావో అనే నినాదాన్ని తెరపైకి తీసుకురావడంతో అనూహ్య పరిణామాల మధ్య మేఘారెడ్డికి ఎమ్మెల్యే టికెట్ వరించిందనే ప్రచారం కూడా లేకపోలేదు. ఈ సందర్భంలో మేఘారెడ్డి బహిరంగంగానే చిన్నారెడ్డిని కోరుతూ చిన్నన్న పెద్ద మనసు చేసుకుని టికెట్టు నాకు వదిలేయి నిన్ను నెత్తిన పెట్టుకుని చూసుకుంటా అనే మాటలు ప్రతి కార్యకర్తను తట్టి లేపింది. తాను ఎమ్మెల్యేగా, చిన్నారెడ్డి మంత్రిగా శివసేనారెడ్డి మరో ఉన్నత స్థానంలో ఉంటూ ముగ్గురం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తామని ఐక్యమత్యాన్ని చాటిచెప్పిన మాటలు నేడు కనుమరుగనివ్వడం వెనుక అంతర్యం ఏమిటనేది అందరి మదిలో మెదులుతున్న ప్రశ్న, అంతటి ఉదార స్వభావంతో ఉన్నఎమ్మెల్యేను సైతంషాడో ఎమ్మెల్యే తప్పుదోవ పట్టిస్తున్నదని పార్టీలోని నాయకులు, కార్యకర్తలు బాహటంగా పేర్కొంటున్నారు. ఆ షాడో ఎమ్మెల్యేను వీలైనంత త్వరలో కట్టడి చేయకపోతే ఎమ్మెల్యేకు తలపోటు తప్పదని కూడా జోరుగా ప్రచారం సాగుతుంది.

# ప్రజలకు మున్సిపాలిటీ వాటర్

## మున్సిపాలిటీ సిబ్బందికి మినరల్ వాటర్..!!



**వనపర్తి ప్రతినిధి మే25 ప్రభాతవార్త:** వనపర్తి పుర ప్రజలందరికి మున్సిపాలిటీ కార్యాలయం సిబ్బంది మాత్రం ప్రవేటు వాటర్ కి అలవాటు పడ్డారు. ప్రజలు తాగే మున్సిపాలిటీ వాటర్ నాణ్యత లేవని , తెలిసినట్లుందని ప్రవేట్ వాటర్ వాడుతున్నారని నేటిజన్లు ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీ నుంచి సరఫరా చేసే తాగునీటిలో నాణ్యత లేకపోవడం వల్లే మినరల్ వాటర్‌కు ముగ్గు చూపుతున్నారని కార్యాలయానికి వచ్చే ఫిర్యాదు దారులు, అవసరాల నిమిత్తం కోసం వచ్చే ప్రజలు అవాక్కయ్యారు. ఈ దృశ్యాలను వార్త విలేఖరి కెమెరాలో బంధించారు.

# ఉపాధి పనిలో మస్టర్‌ల కోసమే సహాయ మేటును నియమించాలి

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

**చిన్నంబావి,మే 25 ప్రభాతవార్త :** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటి సమావేశం ఆత్మకూర్ మండల కేంద్రంలో ఎస్.రాజు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు మాట్లాడుతూ గత రెండు నెలల నుంచి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద జరుగుతున్న పనుల ప్రదేశానికి జిల్లాలోని మొత్తం 14 మండలాలలో 152 గ్రామాలను సంఘం పర్యటన బృందాలు సందర్శించడం జరిగిందనీ, ఈ సందర్భంగా వ్యవసాయ కూలీలు తమ సమస్యలను పర్యటన బృందాలకు తమ గోడును వెలిబుచ్చుతూ, తీవ్ర ఎండలో పని చేసిన కూడా సమ్మర్ అలవెన్స్‌లను ఇవ్వకపోవడం దారుణమని, తమ సొంత పనిముట్లతో పనులు చేస్తున్న కూడా కనీసం పనిముట్లకైనా రోజువారిగా డబ్బులు ఇవ్వడం లేదని కుటుంబాలకు పని దినాలు సరిపోవడం లేదని, ఇంత తీవ్ర ఎండలో నేలలు గట్టిగా ఉండడం వలన కొలతల వలన కూలీ గిట్టడంలేదని, తమ ఆవేదనలు తెలియజేయడం జరిగిందని ఆయన అన్నారు. వ్యవసాయ కూలీలకు ఉపాధి పథకంలో పనులను చేయిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు, కొత్త గ్రామ పంచాయతీలో ఆరు సంవత్సరాల నుండి ఉపాధి పనులను తమ భుజాల మీద వేసుకుని ఎట్టి పని మాదిరిగా పని చేయిస్తున్న సీనియర్ మేట్లకు కేంద్ర ప్రభుత్వం కొత్తకొత్త పద్ధతులను ప్రవేశపెట్టడం వలన, తెల్లవారుజామున 5 గం.లకే నిద్రనుంచి లేచి, సాయంత్రం ఏడు గంటల వరకు నిద్రాహారాలు మాని, మానసిక ఒత్తిడికి గురవుతూ నిరంతరం పని ఆందోళనలోనే నిమగ్నమౌతూ, అనారోగ్యాలకు గురవుతూ ప్రతి గ్రామంలో 200ల నుంచి ఎనిమిది వందల మంది కూలీ జనానికి అయిదారు పని ప్రదేశాలలో పనులు చేయిస్తూ హాజరులు, ఫొటో క్యాప్చర్ తీసుకుంటూ తీవ్ర పని ఒత్తిడిలకు గురవుతున్నారన్నారు. కాబట్టి ఉన్నత అధికార యంత్రాంగం ఫీల్డ్ అసిస్టెంట్లకు, సీనియర్ మేట్లకు ప్రతి పని ప్రదేశానికి అధికారికంగా సహాయ మేట్లుగా నియమించి,వారికి సపరేటు మస్టర్ ఇచ్చి కనీసం ప్రభుత్వ పరంగా రూ. 500లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఉపాధి కూలీలకు సమ్మర్ అలవెన్స్‌లను తిరిగి ప్రారంభించాలని, పనిముట్లకు రోజువారిగా రూ. 20 చొప్పున ఇవ్వాలని, కొలతలు లేకుండా కనీసం రూ. 400లైనా చెల్లించాలని, కుటుంబాలకు పని దినాలు సరిపోవడం లేదు. కాబట్టి ప్రతి జాబ్‌కార్డుకు 200 ల రోజుల పని దినాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. అజయ్, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్. దేవన్న, జిల్లా కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

- పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించవద్దు
- కేంద్రంలోకి సూపరింటెండెంట్‌కు తప్ప సెల్‌ఫోన్‌లు
- తీసుకెళ్లేందుకు ఎవరికి అనుమతి లేదు
- మహబూబ్‌నగర్ జిల్లాలో 36 సెంటర్లలో పరీక్ష రాయనున్న 15,199 అభ్యర్థులు
- మహబూబ్‌నగర్ కలెక్టర్ జి. రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 25 ప్రభాతవార్త:** టిఎస్ పిఎస్‌సి గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను అత్యంత జాగ్రత్తగా, ప్రశాంతంగా, పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ తెలిపారు. టిఎస్ పిఎస్‌సి గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై రీజినల్ కో ఆర్డినేటర్స్, పోలీస్ నోడల్ ఆఫీసర్స్, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులతో నిర్వహించిన వెబెక్స్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ గ్రూప్ ప్రిలిమినరీ పరీక్షను ఎంతో జాగ్రత్తగా, పారదర్శకంగా, ఎలాంటి తప్పిదాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. జూన్ 9వ తేదీన ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 1. గం.ల వరకు నిర్వహించనున్న టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు మహబూబ్‌నగర్



మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్

జిల్లాలో 15199 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని వారికోసం 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్ష పకడ్బందీగా నిర్వహణ కోసం 2 రీజినల్ కో ఆర్డినేటర్లను, 36 మంది డిపార్టుమెంటల్ అధికారులు,8ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లు,ఒక రిజర్వుతో బృందాలను, రూట్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. వాష్‌రూమ్స్, టాయిలెట్స్ శుభ్రంగా ఉంచాలని, త్రాగునీరు ప్రతి రూమ్ బయటఉంచాలని, ఫాన్స్, లైట్స్,మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థుల బయోమెట్రిక్ వెరిఫికేషన్ క్షుణ్ణంగా పరిశీలించాలని ఎక్కడ ఇలాంటి తప్పిదాలు జరగకుండా అధికారులుచూసుకోవాలన్నారు.పరీక్ష కేంద్రాల్లోకిసెల్‌ఫోన్, బ్లూటూత్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. ఎగ్జామ్ క్యాంపస్ లోకి చీఫ్ సూపరింటెండెంట్‌కు తప్ప ఎవరికి సెల్‌ఫోన్ తీసుకెళ్లేందుకు అనుమతించవద్దని తెలిపారు. డిపార్టుమెంటల్ అధికారులు పరీక్ష రోజున ఉదయం 8 గం.లకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్ష పూర్తయ్యే వరకు కేంద్రం నుండి ఎవరు కూడా బయటకు వెళ్లడానికి వీలు లేదన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలన్నారు. దివ్యాంగులు అంధ అభ్యర్థుల కోసం స్క్రైబ్స్‌ను గుర్తింపు కార్డు చూసి అనుమతించాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి గుర్తింపు కార్డు లేకుండా ఎవరిని కూడా అనుమతించవద్దని సూచించారు. పరీక్ష సమయం ముగిసేంత వరకు రీజినల్ కో ఆర్డినేటర్స్, సూపరింటెండెంట్స్ అప్రమత్తంగా ఉండి పరీక్ష ప్రశాంతంగా జరిగేలా చూడాలని సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, జిల్లా రెవెన్యూ అధికారి కెవివి రవికుమార్, డిపార్టుమెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్, సూపరింటెండెంట్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అసంఘటిత రంగాల్లో పనిచేసే కార్మికులు తమ హక్కులను పొందాలి

## -సీనియర్ సివిల్ జడ్జీ జి.సబిత

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే25 ప్రభాతవార్త:** అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు కార్మిక చట్టాలు, హక్కులపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని నాగర్‌కర్నూల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత తెలిపారు. శనివారం నాగర్‌కర్నూల్ మండలంలోని ఎండబెట్ల గ్రామంలో కార్మికులు, మహిళలతో నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ అసంఘటిత రంగంలోని కార్మికులను వివిధ సాంఘీక సంక్షేమ చట్టాలు, పరిపాలన కార్యక్రమాలు మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల ప్రకారం ప్రయోజనాలను పొందేందుకు పేదల హక్కులకు భంగం కలిగినప్పుడు వారికి ఉచిత న్యాయ సహాలు, న్యాయ సేవలు అందించేందుకు జిల్లా, మండల స్థాయిలో న్యాయ సేవాధికార సంస్థ పనిచేస్తోందన్నారు. అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులు తమ పేర్లను ఈ శ్రమ్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా కార్మికులకు లభించే పథకాలు,నష్ట పరిహారంవంటివి పొందేందుకు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం జడ్జీ నాగర్‌కర్నూల్‌లోని సబ్ జైలును పరిశీలించి జైలులో ఉన్న 23 మంది ఖైదీలకు అందుతున్న సదుపాయాలను జైలర్ నాగరాజ్‌తో అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జీ శ్రీనిధి, ఇతర న్యాయవాదులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జీ జి.సబిత

# రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**లింగాల,మే25 ప్రభాతవార్త:** వర్షాకాలం సమీపిస్తుండడంతో రైతులకు ఫర్టిలైజర్ డీలర్లు నకిలీ విత్తనాలు అమ్మితే అట్టి డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామి వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి, ఎస్సై జగన్‌మోహన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పలు విత్తన, ఎరువుల దుకాణాలను వ్యవసాయ,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా కలిసి తనిఖీలు చేపట్టారు. దుకాణాల్లో నకిలీ విత్తనాలు ఉన్నాయా ఆరా తీశారు. అలాగే సరైన ధృవపత్రాలు కలిగి ఉన్నారా లేదా అని బిల్ బుక్స్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైసెన్స్ పొందిన డీలర్లు మాత్రమే రైతులకు ఎరువులు, విత్తనాలు అమ్మకాలు చేపట్టాలని, ఒకవేళ లైసెన్స్ లేకుండా రైతులకు విత్తనాలు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు విత్తనాలు, ఎరువులు అమ్మే సమయంలో తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని సూచించారు. అలాగే రైతులు కూడా డీలర్ల వద్ద విత్తనాలు కొనేముందు రశీదును తీసుకుని పంటలు పండేంత వరకు రశీదును తమ వద్ద ఉంచుకోవాలన్నారు. ఎరువులు విత్తనాలు కొనేముందు వ్యవసాయశాఖ సలహాలు, సూచనలు తీసుకోవాలని కోరారు. మండలంలోని గ్రామాల్లో నకిలీ విత్తనాలు అమ్మితే వారి సమాచారం పోలీస్, వ్యవసాయశాఖ వారికి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న ఎస్సై జగన్‌మోహన్, ఏఓ నాగార్జునరెడ్డి

# ఓటింగ్ లెక్కింపును బాధ్యతగా నిర్వహించాలి

- వనపర్తి అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్

**వనపర్తి ప్రతినిధి మే 25 ప్రభాతవార్త:** జూన్ 4న నాగర్‌కర్నూల్ జిల్లాలో పెరిగే పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ లెక్కింపును సజావుగా నిర్వహించేందుకు సిబ్బంది తమ బాధ్యతలను జాగ్రత్తగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్ ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వనపర్తి నియోజకవర్గ కౌంటింగ్ సిబ్బందికి మాస్టర్ ట్రైనర్‌ల ద్వారా మొదటి స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణకు హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సిబ్బంది తమ కౌంటింగ్ బాధ్యతలు నిబంధనలకు అనుగుణంగా నిర్వర్తించాలని సూచించారు. కౌంటింగ్‌లో సిబ్బంది పాటించల్సిన నియమాలు, కౌంటింగ్ చేసే విధానం పై మాస్టర్ ట్రైనర్‌లు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని హెచ్చరించారు. మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ రమేష్, కిషన్ నాయక్ కౌంటింగ్ సిబ్బందికి ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈవియం నోడల్ అధికారి పూర్ణాచందర్, టేబుల్ సూపర్వైజర్‌లు, సహాయకులు, కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, హాజరైన కౌంటింగ్ సిబ్బంది

# ఈదురు గాలుల బీభత్సం

(మొదటి పేజీ తరువాయి)

నేలకొరిగిన వృక్షాలను తొలగించాలని, విద్యుత్ స్తంభాలను తిరిగి ఏర్పాటు చేసి విద్యుత్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అచ్చంపేట మాజీ ఎంపీపీ రామనాథం,నాయకులు నరసింహారెడ్డి, రమేష్‌రెడ్డి, వంశీ, రవీందర్‌తో పాటు పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

**అంధకారంలో గ్రామాలు:** ఉప్పునుంతల మండలంలో శుక్రవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో రాయిచేడ్ గ్రామానికి చెందిన గొడుగు వెంకటయ్య కోళ్ళ షెడ్డుపై కప్పులు విరిగిపడ్డాయి. అదేసమయంలో పొలంలో పని చేస్తున్న గొడుగు లింగమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స కోసం ఆమెను హైదరాబాద్‌కు తరలించారు. మండలంలోని సూర్య తండా, పిరట్వాన్‌పల్లి, ఈరట్వాన్‌పల్లి, రాయిచేడ్ గ్రామాల్లో 11కెవి స్తంభాలు 25, ఎల్టిలైన్స్ స్తంభాలు 35 విరిగిపడ్డాయి. దీంతో ఆయా గ్రామాలలో శుక్రవారం రాత్రి నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సంఘటన వివరాలు సేకరించి విద్యుత్ పునరుద్ధరణకు విద్యుత్‌శాఖ ఏఈ అమర్‌సింగ్ ఆధ్వర్యంలో చర్యలు చేపడుతున్నారు. పెద్ద పెద్ద చెట్ల కొమ్మలు విరిగి చెల్లా చెదురుగా పడిపోయాయి. బాధితులను పార్టీ మండలాధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, తిప్పర్తి నరసింహారెడ్డి పరామర్శించారు. ఈదురు గాలుల పట్ల ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. ఈదురుగాలి ప్రభావం రాయిచేడు, సూర్యతండా,



నెలకొరిగిన వృక్షాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

పిరట్వానిపల్లి, ఈరట్వాన్‌పల్లి గ్రామాలలో ఎక్కువగా ఉంది. ఈ ప్రాంతమంతా అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ పర్యటించి ఉన్నత అధికారులకు జరిగిన నష్టంపై వివరించారు. బాధితులకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటు ఉప్పునుంతల ఎంపిపి అరుణ నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, నరసయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అడపాల గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపిపి రామనాథం, సూరం రమేష్‌రెడ్డి, కొత్త అచ్యుతారెడ్డి, జిన్నింగ్ మిల్లు యజమానులు తుమ్మల శ్రీనివాస్‌రెడ్డి, సూరం ప్రశాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.





# పిడుగుపాటుకు గురై కాడేద్దు మృతి



**వెల్దండ, మే25 ప్రభాతవార్త:** వెల్దం డ మండల పరిధిలోని చొక్కన్నపల్లి గ్రామానికి చెందిన ధ్యాప చంద్రారెడ్డికి చెందిన కాడేద్దును శుక్రవారం రాత్రి తన వ్యవసాయ పొలంలో కట్టేశారు. రాత్రి ఈదురుగాలులుతో కూడిన వర్షంతో పాటు కాడేద్దుపై పిడుగు పడటంతో కాడేద్దు అక్కడి క్కడే మృతి చెందినది. శనివారం ఉదయం తన వ్యవసాయ పొలానికి వెళ్లి చూసే సరికి కాడేద్దు మృతి చెంది ఉండటంతో రైతు బోరున విలపించాడు. వ్యవసాయానికి అండగా ఉండే కాడేద్దు మృతి చెందడం చాలా బాధకరంగా ఉందన్నారు.ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని రైతు కోరారు.

# చికిత్స పొందుతున్న మాజీ సర్పంచ్ మృతి



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే

**వెల్దండ, మే25 ప్రభాతవార్త:** వెల్దండ మండలం చెదురుపల్లి గ్రామ పంచాయతీలోని బొల్లిగుట్టతాండకు చెందిన చెదురుపల్లి మాజీ సర్పంచ్ రాత్లావత్ వాలా య నాయక్ ఐదు రోజుల క్రితం కల్వకుర్తి నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా వెల్దండ సమీపంలో లారీ ఢీకొట్టడంతో ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతి చెందిన రాత్లావత్ వాల్యానాయక్‌ను స్వగ్రామానికి తీసుకొచ్చారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లా డుతూ వాల్యానాయక్ మృతి చెందడం ఎంతో బాధకరమని, గిరిజనుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజ్, నాయకులు భాస్కర్‌రావు, ముచ్చర్ల మధుసూదన్‌రెడ్డి, నిరంజన్, కొండలుయాదవ్,శేఖర్, రవిగౌడ్,అశోక్, ఈదులపల్లి శ్రీను తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**వెల్దండ, మే 25 ప్రభాతవార్త:** మండలంలోని చెదురుపల్లి గ్రామానికి చెందిన గడిగ రాములు అనారోగ్యంతో బాధపడుతూ గత 4 రోజుల క్రితం మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని చెర్కూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ నర్సింహ్మ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ భీమయ్యగౌడ్‌లు పరామర్శించి రూ.4వేల ఆర్థిక సహాయంతో పాటు క్వింటాల్ బియ్యాన్ని అందించారు. మృతుడి కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో మైసయ్య, శ్రీను, లాలయ్య, రాజు, జంగయ్య, మల్లయ్య, రమేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

# విత్తన కొనుగోలులో రైతులు జాగ్రత్తలు పాటించాలి

**వెల్దండ, మే25 ప్రభాతవార్త:** రైతులు నాసిరకం విత్తనాలు కొనుగోలు చేయకుండా నాణ్యమైన విత్తనాలను తీసుకునే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి మంజుల రైతులకు సూచించారు. మండల కేంద్రంతో పాటు నగరగడ్డతండా, పెద్దాపూర్, బర్కత్‌పల్లి, తిమ్మినోనిపల్లి, పోతేపల్లి, గొల్లొనిపల్లి గ్రామాల్లో శనివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వర్షకాలం సందర్భంగా విత్తన కొనుగోలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ లైసెన్స్‌లు కలిగిన వారి వద్దనే రైతులుఎరువులు, విత్తనాలుకొనుగోలు చేయాలన్నారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు రసీదు తీసుకోవాలని, రసీదుపై కంపెనీ పేరు, రకం, ధర, లార్ట్ నెంబరుఉండాలన్నారు. అవగాహన సదస్సులో ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ